

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 2972 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 68.608టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 100, పెన్నా డెల్టా 2500, కండలేరు వరద కాలువకు 2000 క్యూసెక్కులు, పెన్నా నదికి 1400 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.294 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం తగదు

- డీఆర్ఓ విజయ్ కుమార్



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యం తగదని జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం నెల్లూరు కలెక్టరేట్లోనే తిక్కన ప్రాంగణంలో అన్ని శాఖల అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన ఓ ఆర్‌డిఓ స్థాయి అధికారి డిఎస్పీలకు కూడా మెమోల్ జారీ చేసిన సంఘటనలు పలుచోట్ల జరిగి ఉన్నాయని, వాటిని గుర్తించి జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే ప్రభుత్వ శాఖలకు గల బ్యాంకు ఖాతాల వివరాలు వెంటనే నివేదించాలన్నారు. ఈపిటిఎఫ్ నమోదులో జిల్లాలో చాలామంది అధికారులు నిర్లక్ష్యం వైఖరి విడనాడాలని తెలిపారు. అనంతరం శాఖల వారిగా పనితీరును సమీక్షించారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ నాగరాజు కుమారి, డ్వామా పిడి గంగాభవాని, డిబిసిడబ్ల్యూఓ వెంకట లక్ష్మమ్మ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రంజాన్ ఉపవాస క్యాలెండర్‌ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రంజాన్ ఉపవాస క్యాలెండర్‌ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి సోమవారం తమ నివాసంలో ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం భక్తి, సహనం, త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాసదీక్షలు పాటించే ముస్లిం సోదరులు ఆరోగ్యంతో, శాంతితో ఈ పవిత్ర మాసాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతత్వం మరింత బలపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు, మైనార్టీ నాయకులు, పాల్గొని ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆర్షియాబేగం, హజరత్, అన్వర్ తదితర ముస్లిం నేతలు పాల్గొన్నారు.

## జే ఈ ఈ మెయిన్స్ ఫలితాలలో నారాయణ విద్యార్థుల ప్రతిభ



**నెల్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త–విద్య :** సోమవారం ఎన్ టీ ఏ విడుదల చేసిన జే ఈ ఈ మెయిన్స్ 2026 జనవరి సెషన్ కు సంబంధించి హరినాథపురం నారాయణ ఐఐటి అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఐఐటి అకాడమీ విద్యార్థి వి. కుశాల్ 99.94 పర్సంటైల్ సాధించి జాతీయస్థాయిలో మొదటి స్థానంలో నిలవగా పి. అక్షయ్ వశిష్ట 99.92 పర్సంటైల్ సాధించారు. అలాగే ఎం యశ్వంత్ 99.88, జి సాయి లిఖిత్ 99.88, ఎస్. విష్ణు జ్ఞాతిక 99.87 పర్సంటైల్, ఇ. కుష్వంత్ 99.86 పర్సంటైల్, టి దత్త సాత్విక్ 99.74, షేక్ సాయి కిరణ్ 99.41 పర్సంటైల్ సాధించి జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా నగరంలోని హరినాథపురం నారాయణ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు నారాయణ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఎంతటి ఘనవిజయాన్ని సాధించడం ఆనందంగా ఆనందంగా ఉందన్నారు నిష్ణాతులైన అధ్యాపకులు విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణతో పటిష్టమైన మైక్రో షెడ్యూల్ను అందించి వారి విద్యాభివృద్ధికి తోడ్పాటున అందించారన్నారు. అలాగే బోధన పద్ధతులు వారాంతపు పరీక్షలు నిర్వహించి అత్యుత్తమ ఫలితాలు అందిపుచ్చుకునేందుకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు ఈ సందర్భంగా అధ్యాపకులను కళాశాల సిబ్బందిని విద్యార్థుల తల్లిదండ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో కోర్ డీన్, డీన్, డీజీఎం లో ఏజీఎం లో ప్రిన్సిపాల్ లు అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే



**బిట్రగుంట ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** బోగోలు మండలం కటనోతల గ్రామంలో శివాలయంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా దైవ దర్శనం అనంతరం శివపార్వతుల కళ్యాణం లో ఆయన పాల్గొని నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆ పరమేశ్వరుని కోరుకుంటున్నానని చెప్పారు. నియోజకవర్గం లోని పురాతన చారిత్రాత్మకమైన ఆలయాలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఆయన వెంట మండల, గ్రామ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## మంచితనానికి నిర్వచనం వెంకటేశ్వర్లు



**బుచ్చి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** పంచాయితీరాజ్ ప్రాజక్టులో కోవూరు డివిజన్ బుచ్చిరెడ్డిపాలెంలో పనిచేస్తున్న వి.వెంకటేశ్వర్లు పదోన్నతిపై గూడూరు డివిజన్‌కి బదలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనను బుచ్చిరెడ్డిపాళెం కార్యాలయంలో డి ఇ టి.శ్రీనివాసులురెడ్డి నేతృత్వంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డిఇ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు వి.వెంకటేశ్వర్లు జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ నుండి అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్‌గా పదోన్నతిపై గూడూరు పిఆర్ఐ కి బదలీ కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వెంకటేశ్వర్లు 1991లో వర్క్ఇనస్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి ఎంతో మంది ఉన్నతాధికారుల మనన్నలు పొందారని అన్నారు. 35 సంవత్సరాలు అంకిత భావంతో పనిచేసిన ఈ వెంకటేశ్వర్లు ఈనెలాఖర్‌లో రిటైడ్ కూడా కాబోతున్నారని వారు పేర్కున్నారు. అందరికి అందుబాటులో వుంటు మంచితనానికి నిర్వచనం అయిన వ్యక్తి వెంకటేశ్వర్లు అని అన్నారు. అనంతరం సన్మాన గ్రహిత వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతు 35 సంవత్సరాల సర్వీస్‌లో ఎంతో మంది ఉన్నతాధికారుల వద్ద అంకిత భావంతో పనిచేశానని అన్నారు. డిఇ శ్రీనివాసులురెడ్డి తనకు ఇచ్చిన సహకారం మరువలేనిదని చెప్పారు. అలాగే డిఇ సుధాకర్‌రెడ్డి అనేక విషయాలలో సహాయసహకారాలు అందించారని,అలాగే కార్యలయం సిబ్బంది కూడా ఎంతో సహకారం అందించారని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు,కార్యలయం సిబ్బంది ఆయనకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యనరకమంలో పంచాయితీరాజ్ ప్రాజక్టు జిల్లా ప్రెసెడింట్ ఎఇ ఖాదర్‌మస్తాన్, ఆత్మకూరు ఏఇ మల్లికార్జునరావు ,జెఇఇ భూలా, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ శిరిషా, రికార్డు అసిస్టెంట్ వినోద్, అటెండర్ రమేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ( ఇషాక్ ), సైట్ ఇంజనీర్ నాగరాజు, తదితరులు పాల్గోన్నారు.

## విన్నపాలు : వినవలె

- జిల్లా కలెక్టరేట్‌కు అర్జీదారుల బారులు
- క్షేత్రస్థాయిలో పరిష్కారం కానీ అర్జీలు
- జిల్లా కేంద్రానికి పరుగులు
- పరిష్కార వేదికకు 307 అర్జీలు





**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ హిమాన్షు శుక్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ మురళి, డిపిఓ వసుమతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కృష్ణ కుమార్, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

**కలెక్టర్ మాట్లాడుతూ** ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు, పింఛన్లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను బియాండ్ యస్‌యల్‌ఏ పోకుండా చూడాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని శాఖలలో అర్హత కలిగిన వారందరికీ రానున్న నెల లోపల పదోన్నతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అవసరమైన శాఖలలో పానల్ జాబితాలను తయారు చేసి పదోన్నతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని శాఖలలో ఎప్పటినుంచో సర్వీస్ లో ఉంటూ పదోన్నతులు పొందని వారు ఇంకా ఉన్నారని క్రిమినల్ కేసులు లేని శాఖ పరమైన కేసులు లేని వారందరికీ అవకాశం కల్పించాలన్నారు. ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లును జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతపాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. సోమవారం జరిగిన ప్రజాపిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదుల స్వీకరణ త్వరితగతిన పరిష్కారానికి డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసి అర్జీల సత్వర పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

**పరిష్కార వేదికకు 307 అర్జీలు** సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 307 అర్జీలు కలెక్టర్ కార్యాలయానికి వచ్చాయి. వాటిల్లో రెవెన్యూ 148 మున్సిపాలిటీ 30 సర్వే శాఖ 18 పోలీస్ శాఖ 14 రిజిస్ట్రేషన్, స్టాంపులు శాఖ 15 తదితర శాఖలలో మరిన్ని ఉన్నాయి.

## ప్రతిష్ఠాత్మకంగా ప్రజాసమస్యల పరిష్కారవేదిక



**నెల్లూరు కార్పోరేషన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కారవేధికలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ.నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. కార్యాలయంలని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం లో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులందరూ 300చదరపు అడుగుల ఉచిత టిడ్కో గృహాల కోసం ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నోటీసులు ఇచ్చినప్పటికి గృహాలకు రిజిస్ట్రేషన్ చేసుకోకుండా స్వాధీనం పొందని 508 గృహాలను అర్హులైన ఇతరులకు పిఎం అవాస్‌యోజన 2.0 ద్వారా అందజేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేశామని కమిషనర్ ప్రకటించారు. 365చ.అ, 430చ,అ టిడ్కో గృహాల కోసం ధరఖాస్తు చేసుకొని సంబంధిత సచివాలయాల్లో లేదా నగరపాలక సంస్థలోని హౌసింగ్ విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక విభాగాల వారీగా టిడ్కో హౌసింగ్ 14, టౌన్‌ప్లానింగ్ 12, రెవెన్యూ 07, ఇంజనీరింగ్ 07, పబ్లిక్‌హెల్త్ 04, అకౌంట్‌సెక్షన్ 2, మొత్తం 46వినతులను కమిషనర్ స్వీకరించారు. నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటి కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రహంతుజానీ, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దినేష్, పట్టణ ప్రణాళిక విభాగం ఇన్‌చార్జ్ సిటీపాలర్ రఘునాథరావు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి ని దర్శించుకున్న

మాజీ హోం మినిష్టర్ కోడలు, మైలవరం ఎమ్మెల్యే సతీమణి



**బుచ్చి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలో శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయిని మాజీ హోం మినిష్టర్ వసంతనాగేశ్వరరావు కోడలు, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సతీమణి శిరిషా, కుమార్తె భావన స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అర్చకులు వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతు జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, పుట్టా లక్ష్మీకాంతమ్మ దంపతులతో గతంలో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. గతంలో మూడు పర్యాయాలు శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయిని దర్శించుకున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా అర్చకులు వారికి ప్రసాదాలు అందజేశారు. ఆలయ సహాయ కమీషనర్ ఆర్యభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి వారికి వెంట వున్నారు.

## మూసివేసిన మరుగుదొడ్లు.. ఇబ్బందుల్లో ప్రయాణికులు



**ఉదయగిరి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి పంచాయతీ బస్టాండ్‌లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మరుగుదొడ్లు గత మూడు రోజులుగా మూసివేసి ఉన్నారు. ఫలితంగా శివరాత్రికి వచ్చి వెళ్లే భక్తులు తెల్లవారుజామున దూర ప్రాంతాల నుంచి దిగే ప్రయాణికులు ప్రత్యేకించి మహిళా ప్రయాణికులు నరకం చవిచూస్తున్నారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఉదయగిరి పంచాయతీ బస్టాండ్‌లో ప్రయాణికుల రాకపోకలు ప్రారంభమవుతాయి. ఉదయగిరి కేంద్రంగా ఎటు వెళ్లాలన్నా కూడా సుమారు రోజుకి కనీసం రెండు నుంచి మూడు వేల మంది రాకపోకలు సాగిస్తూ ఉంటారు. వీరిలో మహిళలు పిల్లలు విద్యార్థులు వృద్దులు రకరకాల వారు ప్రతినిత్యం పంచాయతీ బస్టాండ్ నుంచే వారి రాకపోకలు సాగించాలి. అత్యవసర పరిస్థితుల్లో కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లాలంటే ఎటు వెళ్లే దానికి అవకాశం లేకుండా పోయింది. ఒక వేళ అర్జెంట్ అయితే ఒక ఆటోను బాడుగకు తీసుకుని 100 రూపాయలు చెల్లించి ఊరి బయటకు వెళ్లే దుస్థితి నెలకొని ఉంది. ప్రయాణికుల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మండల స్థాయి అధికారులైన జిల్లా స్థాయి అధికారులైన తక్షణం స్పందించి మరుగుదొడ్లకు మరమ్మత్తులు జరిపి ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## తాటి చెట్ల పాలెంలో తీవ్ర విషాదం

ఈతకు వెళ్లి ఒకరు మృతి మరొకరు గల్లంతు



**బిట్రగుంట ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** బోగోలు మండలం తాటిచెట్లపాలెం గ్రామంలో సముద్ర తీరంలో సోమవారం ఈతకు వెళ్లి ఒకరు మృతి చెందగా మరొకరు గల్లంతైన సంఘటన జరిగిం.ది దగదర్తి మండలం కు చెందిన ఉలవపాడు గ్రామానికి చెందిన కొంగి దీపక్, నూనె లోకేష్, ఇమ్మానియేల్ సరదాగా సముద్రంలోని ఈతకు వెళ్లారు. ఇందులో కొంగి దీపక్, నూనె లోకేష్ సముద్రంలో మునిగిపోగా కొంగి దీపక్( 18) మృతి చెందారు. నూనె లోకేష్ గల్లంతయ్యాడు. ఈ విషయాన్ని ఇమ్మానియేల్ పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి మెరైన్ పోలీసులు బిట్రగుంట పోలీసులు రంగ ప్రవేశం చేసి కొంగి దీపక్ మృతదేహాన్ని వెలికి తీసి గల్లంతైన లోకేష్ కోసం వెతుకుతున్నారు. ఈ సంఘటనతో ఉలవపాడు గ్రామం లో విషాద ఛాయలు నెలకొన్నాయి

## డయల్ యువర్ ఎస్‌ఈ కార్యక్రమానికి 7 ఫిర్యాదులు



**నెల్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త–వైద్యం** సోమవారం విద్యుత్ భవన్ నెల్లూరు నందు ఆంధ్రప్రదేశ్ దక్షిణ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని డివిజన్ల నుండి మొత్తం 7 ఫిర్యాదులు అందినట్లు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం తెలిపారు. ఈ ఫిర్యాదులు ముఖ్యంగా రోడ్డు వేసిన కారణంగా పోల్ హైట్ తగ్గిన అంశాలు, బార్బర్ షాపుకు ప్రభుత్వ రాయితీ మంజూరు, త్రీఫేస్ కన్వర్షన్, మీటర్ రీడింగ్ సమస్యలు, లోఓల్టేజి సమస్యలు, వ్యవసాయ నూతన సర్వీసులు, గృహ విద్యుత్ సర్వీసులకు లైటిల్ ట్రాన్స్‌ఫర్ తదితర అంశాలకు సంబంధించినవిగా ఉన్నాయని వివరించారు. అందిన ప్రతి ఫిర్యాదును చాలా సీరియస్‌గా తీసుకొని, సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లకు వెంటనే తెలియజేసి సమస్యల రెక్టిఫికేషన్ పూర్తి చేసిన అనంతరం ఫోటోతో సహా నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునీంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్లు తిరుపతయ్య, నరసింహారావు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## యోగా శిక్షకుల నియామకానికి ఇంటర్వ్యూలు



**చిల్లకూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** మండలంలోని మోమిడి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో ఒక పురుష, ఒక స్త్రీ పార్ట్ టైం యోగా శిక్షకుల నియామకానికి 24వ తేది ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఆయుర్వేద వైద్యాధికారిణి డా.రాజ్యలక్ష్మి తెలిపారు. ఎంఎస్‌సి యోగా పిజి డిప్లొమా (యోగా) డిప్లొమా (యోగా)లలో విద్యార్హత లేకున్న యోగాలో అనుభవం కలిగినవారు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉందన్నారు. స్త్రీ యోగా శిక్షకురాలికి గంటకు రూ. 250 ఒక నెల నందు 20 పని గంటలు, పురుష యోగా శిక్షకుడికి గంటకు రూ. 250 ఒక నెల యందు 32 పుని గంటలు ఎక్కువ విద్యార్హతతో కూడిన అభ్యర్థులు లేని పక్షంలో మాత్రమే తరువాత విద్యార్హత గల అభ్యర్థులు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు వారి యొక్క సర్టిఫికేట్లతో మోమిడి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల నందు 24వ తేదిన ఉదయం 11 గంటలకు జరుగు వాక్ ఇన్ ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

## చంద్రప్రభ వాహనంపై శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారు



**బుచ్చి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని రామకృష్ణా నగరలో కొలువైవున్న శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు చంద్రప్రభ వాహనంపైన శ్రీదేవి,భూదేవి సమాతే శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారు శ్రీకృష్ణుడు అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకుదర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలను ఆలయ కమీటి సభ్యులు పర్యవేక్షించారు.

## కార్పోరేషన్ అన్ని రకాల బకాయిలను వసూలు చేయాలి కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేధికలో కమిషనర్ వైఓ.నందన్ మాట్లాడుతూ నగరపాలక సంస్థకు సుమారుగా రూ.300కోట్లుకు పైగా బకాయిలుగా ఉన్న ఆస్థిపన్ను, తాగునీటి కుళాయిపన్ను, ఖాళీస్థలం పలు పన్నులను ప్రజలు సకాలంలో చెల్లించి నగర వ్యాప్తంగా జరుగుతున్న పలు అభివృద్ధి లైన సెంట్రల్ లైటింగ్, డ్రైన్స్, రోడ్లు, పెయింటింగ్ తదితర పనులలో భాగస్వాములు కావాలని, నిర్దేశించిన సమయంలోపు పన్నులను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ఈ సందర్భంగా సూచించారు. నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన మొండి బకాయిదారులను గుర్తించి కోర్టు వారి సహకారంతో లోక్ అదాలత్ ద్వారా ఇప్పటికే రెండు సార్లు కోర్టు నోటీసులను అందజేశామని నోటీసులు అందుకొన్న బకాయిదారులు కొంతమంది బకాయిలు చెల్లించారని ఇంకా కొంతమంది బకాయిదారులు చెల్లించవలసిన బకాయిలను ఇప్పటికీ చెల్లించక కాలయాపన చేస్తున్నారని తెలిపారు. మొండి బకాయిదారులపై రెవెన్యూ రికవరీ యాక్ట్‌ను ప్రయోగించి వారి నుంచి పూర్తిస్థాయిలో పన్నులను వసూలు చేసేందుకు కఠిన చర్యలు తీసుకోబోతున్నామని కమిషనర్ స్పష్టం చేశారు.

# సమస్యలు పరిష్కారించేంత వరకు ఆందోళన తప్పదు

## కోట మండల విఆర్ఓ అసోషియేషన్ అధ్యక్షులు కృష్ణయ్య

**కోట, ఫిబ్రవరి16 ప్రభాతవార్త** ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేంత వరకు తమ ఆందోళన కొనసాగుతోందని కోట మండల విఆర్ఓల అసోసియేషన్ అధ్యక్షులు పూడి కృష్ణయ్య స్పష్టం చేశారు. సోమవారం భోజన విరామ సమయంలో విఆర్ఓలు నల్లబ్యాడ్జీలతో తహిసీలార్ కార్యాలయాలం ఎదుట నిరశన తెలి పారు. కృష్ణయ్య మాట్లాడుతూ అమరావతి జేఏసీ పిలుపు మేరకు



తమ ఆందోళన కార్యక్ర మాలను మరిం త ఉధృ త్తం చేస్తామన్నారు. ఉన్నతాస్థాయి అధికారులు ఒత్తిళ్లతో విర్వోలు రోడ్డు ప్రమాదాలకు గురువు తున్నారని, కోండాపురం విఆర్ఓను నిర్భంధం చేయడం అధికారుల వేధింపులు వలన మరి కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. గత డిసెంబర్ 24 న రాష్ట్ర జేఏసీ నాయకులు రెవిన్యూమంత్రి అనగాని ప్రసాద్‌తో తమ సమస్యలపై చర్చించిన ఏ లాంటి ఫలి తం కనబడలేదన్నారు. ఈ క్రమంలో దశ వారిగా ఆందోళన కార్యక్రమాలను చేయాలని రాష్ట్ర జేఏసీ పిలుపునిచ్చిందన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే చలో సిసిఎస్ వంటి కార్యక్రమాలను కూడా నిర్వహిచండం జరుగుతుంద న్నారు. మనమందరం ఐక్యంగా పోరాడకపోతే భవిష్యత్తులో బానిసల్లాగా పని చేయాల్సి వస్తోందన్నారు. మం డల స్థాయిలో అందరం ఐక్యంగా ఉండి సమస్యల సాధన కొరకు నిరంతరం పోరాటం చేద్దామని కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ నిరశనలో విఆర్ఓలు సుబ్రమణ్యం, వెంకట రమణమ్మ, రమణయ్య, శ్రీని వాసులు, యాదవయ్య, నరేష్, ఏడుకొండులు పాల్గొన్నారు.

# 19న మండలంలో బహిరంగ ప్రజావేదిక

**మర్రిపాడు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకం మర్రిపాడు మండలం లోని 24గ్రామ పంచాయతీల్లో ఏప్రిల్ 2024నుండి 2025మార్చి 31వరకు జరిగిన పనులకు సంబంధించి 17వ విడత సామాజిక తనిఖీ నిర్వహించనున్నామని మర్రిపాడు మండల అభివృద్ధి అధికారి తెలిపారు. 17వ విడత సామాజిక తనిఖీ 17-01-26 నుండి 02-02-2026 వరకు మర్రిపాడు మండలంలోని 24పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహిస్తారని , 19వ తేదీమర్రిపాడు మండల పరిషత్ కార్యాలయంలో 10గంటలకు సామాజిక తనిఖీబహిరంగ ప్రజావేదిక నిర్వహించబడుతుందని ఎండిఓ తెలిపారు. ఈ ప్రజావేదికలో సామాజిక తనిఖీ వారు వారి నివేదికలను తెలియజేస్తారని కావున బహిరంగ సభకు గ్రామ ప్రజలందరూ హాజరు కావాలని ఎంపిడి కోరారు.

# రచ్చబండ నిర్మాణానికి "మెట్టుకూరు" చేయూత

**అనంతసాగరం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని రామాలయం పరిధిలో రచ్చబండ శిధిలావస్థకు చేరడంతో రచ్చబండను తొలగించి నూతనంగా రచ్చబండ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ రచ్చబండ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షుడు మెట్టుకూరు సుబ్బారెడ్డి లక్షరూపాయలు చేయూతనిచ్చారు. గ్రామస్తుల కోరికమేరకు రచ్చబండ నిర్మాణానికి చేయూతనిచ్చినట్లు మెట్టుకూరు సుబ్బారెడ్డి తెలిపారు.

# కన్నుల పండుగగా విశ్వనాధస్వామి కళ్యాణం

**మనుబోలు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన కొలువైఉన్న శ్రీ విశ్వనాధ స్వామి దేవస్థానం వద్ద మహాశివరాత్రి పురస్కరించుకొని ఉదయం నుండి రాత్రి వరకు వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. మహాశివరాత్రి నాడు సాయంత్రం నిర్వహించే కళ్యాణాన్ని తిలకించ డానికి వేలాది మంది భక్తులతో ఆలయ ప్రాంగ



ణం జన సంద్రంగా మారింది. రంగురంగుల విద్యుద్దీపాలు ,సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. స్వామి వారి కళ్యాణ మండపాన్ని పైనాపిల్ మరియు వివిధ రకాల పుష్పాలతో నిర్వాహకులు అద్భుతంగా అలంకరించారు. అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాల పూజలు నిర్వహించారు. వందల లీటర్ల పాలతో స్వామి వారికి అభిషేకం చేశారు .విశేష అలంకరణలో విశ్వనాధస్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా గుండుబోయిన వెంకటేశ్వర్లు, చాముండేశ్వరీ దంపతులు ,మేకలయోగేశ్వరరావు, రాధికా దంపతులు వ్యవహారించారు. ఆలయ ప్రధాన అర్చకులు గందల్ల శ్రీని వాసులు, నారాయణం పవన్‌కుమార్ దీక్షితులు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముంగర విజయ బాస్కర్‌రెడ్డి, గుండుబోయిన వెంకయ్యయాదవ్ ఈకార్యక్రమాలన్నిటికి తమ సహాకారం అందిస్తు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# విమానాశ్రయ భూముల నష్టపరిహారంపై విచారణ

**దగదర్తి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** విమానాశ్రయ భూముల నష్టపరిహారంపై సోమవారం కొత్తపల్లి కౌరగుంట సచివాలయం నందు కావలి ఆర్డీవో వంశీకృష్ణ నిజమైన లబ్దిదారులను గుర్తించేందుకు రైతులను విచారణ చేశారు. భూసేకరణకు కొత్తపల్లి కౌరగుంట సర్వే నెంబరు 335 లో 89 ఎకరాలకు 65 మంది లబ్దిదారులను రెవెన్యూ రికా



ర్డుల ద్వారా గుర్తించారు. రికార్డుల్లో ఉన్న పట్టాదారులు మరణించడంతో నిజమైన లబ్దిదారులను గుర్తించే పక్రియలో గతంలో కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు చోటు చేసుకున్నాయి. దీనిపై గతంలో పలుమార్లు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇప్పటికే 65 మంది లబ్దిదారులలో 22 మంది నిజమైన వారసులను గుర్తించినట్లు ఆర్డీవో వంశీకృష్ణ తెలిపారు. రికార్డులలో నమోదైన రైతులు మరణించడంతో వారి వారసులను గుర్తించేందుకు పూర్తి విచారణ జరుపుతున్నామని కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి నిజమైన వారసులకు నష్టపరిహారం అందజేస్తామన్నారు. మరోసారి గ్రామసభ నిర్వహిస్తామని త్వరలోనే విమానాశ్రయ భూసేకరణ పక్రియను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాజరస్, డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మీ, ఆర్ఐ ప్రియాంక, సీనియర్ అసిస్టెంట్ శివకుమార్, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

# వెల్లువలా వినతులు

**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో 132 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదని, ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరిష్కరించాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల



స్పష్టం చేశారు. వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్టపరిధిలో పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 132 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. నెల్లూరు రూరల్‌కి చెందిన వ్యక్తిని, సంతపేటకి చెందిన వెంకట్రావు అనే వ్యక్తి చీటీలు వేయించుకొని, నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని, మోసపోయామని, విచారించి న్యాయం చేయాలని కోరారు. బిట్రగుంటకి చెందినటువంటి మహిళను, తన భర్త అత్తమామలు వేధిస్తున్నారని, భర్త చెడు వ్యసనాలకు బానిసై మానసికంగా శారీరకంగా ఇబ్బంది పెడుతున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు. కోటకి చెందిన వృద్ధురాలిని, తన పెద్ద కుమారుడు భార్య, మనవడు బెదిరిస్తూ, తన అనుమతి లేకుండా తనకు జీవనాధారం కోసం ఉంచుకున్నటువంటి పొలంలో నారు వేశారని, అడిగితే దాడి చేశారని, విచారించి న్యాయం చేయాలని కోరారు. చిన్న బజారుకి చెందిన వ్యక్తిని, తన స్నేహితుడు ముజ్మల్ కొట్టి గాయపరిచినట్లు, చిన్న బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయినట్లు, ప్రస్తుతం కోర్టులో కేసు విచారణలో ఉన్నదని, ముజ్మల్ తన మనుషులతో బెదిరిస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, డిసిఆర్‌బి సీఐ రామారావు, మహిళా స్టేషన్ సీఐ సుబ్బారావు, ఎస్బి సీఐలు వెంకటేశ్వర రావు, శ్రీనివాస రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇటుక బట్టీల కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**కావలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** ఇటుక బటీటల వద్ద పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం మండలంలోని సిరిపురం గ్రామంలో బట్టీ కార్మికులను వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో సోమవారం కలసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుల తాళ్లూరు మాల్యాద్రి మండల కార్యదర్శి రాధాక్రిష్ణయ్యలు మాట్లాడుతూ కార్మికులకు కనీసవేతనం ఇవ్వాలని



తెలిపారు. కార్మికులు దూర ప్రాంతాల నుంచి బట్టీల యజమానులు తీసుకువచ్చి వసతి సౌకర్యం కూడా లేకుండా పనిచేయించుకొంటున్నారన్నారు. లేబర్‌ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు.

# కుమార్తె పుట్టినరోజు సందర్బంగా రక్తదానం

కావలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : లైఫ్‌లైన్ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండాపురం మండలం రెడ్‌క్రాస్ కన్వీనర్ తాటికొండ నవీన్ తన కుమార్తె లౌక్య పుట్టినరోజు సందర్బంగా సోమవారం స్థానిక రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేయడం జరిగింది. తాటికొండ నవీన్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ 18నుంచి 60ఏళ్ల వరకు రక్తదానం చేయవచ్చునని తెలిపారు. పురుషులు మూడునెలలకు ఒక్కసారి, మహిళలు నాలుగు నెలలకొకసారి రక్తదానం చేయవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజున , పెళ్లిరోజున రక్తదానంచేసి ప్రాణదాతలుగా నిలవాలన్నారు.




# సంగం లోని శ్రీరాజరాజేశ్వరీ దేవి జ్ఞానపీఠంలో

## శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు

సంగం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త సంగం తిరమన కొండపైన కొలువైవున్న శ్రీ కాశీవిశ్వే శ్వం స్వామి వారికి మహాశివరాత్రి పురస్కరించుకోని ఏకాదశ రుద్రాభిషేకం,రుద్ర యజ్ఞం, లింగోద్భవ కాలపూజలు, అత్యంత భక్తి శ్రద్దల నడుమ నిర్వహించారు. ఈకార్యక్రమం పీఠాదిపతులు రాజరాజేశ్వరానందస్వామి నేతృత్వంలో నిర్వహించారు. రాత్రికి పిరమిడ్ మాస్టర్స్ జిల్లా వ్యాప్తంగా పాల్గోని ధ్యానం చేశారు. ఈకార్యక్రమంలో ఆద్మాత్మిక గురువులు విశ్వజ్ఞాచార్యులు ,ఉషశ్రీ మాతాజీ దంపతులు ,హరిద్వార్ నుండి పూజ్యశ్రీ జ్ఞాన ప్రకాశనందగిరి, పాట్నా నుండి అతిదేశ్వరానంద మహారాజ్, అరు ణా చలం నుండి ఓంస్వామి ,గిద్దలూరు నుండి సత్య జ్ఞానందస్వామి కార్యక్రమంలో పాల్గోని భక్తులకు ఆద్యాత్మిక జ్ఞాన బోద చేశారు. పీఠాదిపతులు రాజరాజేశ్వనాందస్వామి భక్తులకు ప్రసాదాలతోపాటు, అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు.



# మావి బోగస్ పట్టాలు కావు అధికారికంగా మంజూరు చేసినవే

**కావలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** మా పట్టాలు బోగస్ పట్టాలు కావని అధికారికంగానే రెవెన్యూ అధికారులు పంపిణీచేసినవే అని వాటికి సం బంధించిన ఆదారాలు పక్కాగా ఉన్నయని మా గ్రామంల కొందరు అగ్రవర్ణాలకు చెందిన వ్యకుతలు




మా మీద అసత్య ప్రచారాలు చేస్తున్నారని జలదంకి మండలం గట్టుపల్లె గ్రామ దళిత కాలనీకి చెందిన రైతులు ముసలి వెంకటరమణయ్య, కాకాని సునీతలు తెలిపారు. స్థానిక జర్నలిస్టు క్లబ్‌లో గట్టిపల్లె గ్రామానికి చెందిన దళిత కాలనీ రైతులతో కలసి సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009లో అప్పటి జిల్లా కలెక్టర్ రాంగోపాల్‌చే 145మంది లబ్దిదారులకు ఒకొక్కరికి ఒకటిన్నర ఎకరా చొప్పున పట్టాలు ఇచ్చారని తెలిపారు. వన్‌బి మ్యాన్యువల్‌పత్రాలను అందజేసిందన్నారు. మా గ్రామానికి చెందిన కొందరు అగ్రవర్ణ రైతులు రెవెన్యూ రూల్స్‌ప్రకారం గ్రామసభ పెట్టలేదని రూల్స్ ఎక్కడా పాటించలేదని తెలిపారు. అప్పటి ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి మా పట్టాలను దృవీకరించలేదని తెలిపారు. మా వద్ద ఉన్న ప్రతి ఆదారాన్ని మీడియా ముందు పత్రాలను పెడుతున్నామని తెలిపారు. తప్పుడు పత్రాలతో కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవడం జరుగుతోందన్నారు. మావి బోగస్ పట్టాలు అయితే ఎలాంటి చర్చకైనా సిద్దమన్నారు. రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి అగ్రవర్ణాల నుంచి మా భూమిని మాకు ఇప్పించేంత వరకు పోరాటానికి సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కాకాని జనార్ధన్, వట్టికాల మాల్యాద్రి కాకాని మాల్యాద్రి మొద్దు మల్లికార్జున నేలపాటి బ్రహ్మయ్య దగ్గుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి బాటలో దువ్వూరు మధుసూదన్‌రెడ్డి

## - పేద కుటుంబానికి ఆర్ధిక భరోసా

ఇందుకూరుపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త నెల్లూరు జిల్లాలో సేవా కార్యక్రమాలకు మారుపేరుగా నిలిచిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సేవలో నిమగ్నమయ్యారు. దువ్వూరు మధుసూదన్‌రెడ్డి ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే పరమావధిగా భావిస్తూ ఆయన చేస్తున్న సాయం స్థానికంగా చర్చనీయాంశమవుతోంది.



**నిడిముసలిలో విషాధం.. తక్షణమే స్పందన:** ఇందుకూరుపేట మండలం నిడిముసలి గ్రామానికి చెందిన దువ్వూరు పూర్ణయ్య ఇటీవల కన్నుమూశారు. నిరుపేద కుటుంబానికి చెందిన పూర్ణయ్య మరణంతో ఆ కుటుంబం తీవ్ర విషాధంలో మునిగిపోయింది. కనీసం అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా ఇబ్బంది పడుతున్న స్థితిలో ఉన్న ఆ కుటుంబం గురించి సమాచారం అందుకున్న దువ్వూరు మధుసూదన్‌రెడ్డి తక్షణమే స్పందించారు.

**రూ.5వేలు ఆర్ధిక సాయంఅందజేత:** మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మధుసూదన్‌రెడ్డి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తన వంతు సామాజిక బాధ్యతగా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5వేలు నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టాల్లో ఉన్న తమను ఆదుకోవ డానికి ముందుకు వచ్చిన మధుసూదన్‌రెడ్డికి పూర్ణయ్య కుటుంబసభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

**వేమిరెడ్డి స్ఫూర్తితోనే ఈ సేవలు:** ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎందరో పేదలకు, ఆపన్నులకు చేస్తున్న నిరంతర సేవలే తనకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడం వల్ల వచ్చే తృప్తి అమూల్యమైనదని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని ఆయన పునరుద్ఘాటించారు.

**కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉండడమే నిజమైన మానవత్వం:** నిడిముసలిలో పేద కుటుంబానికి రూ.5వేలు ఆర్ధిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్న దువ్వూరు మధుసూదన్ రెడ్డి.. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా అడుగులు.

# సీఆర్‌జెడ్ అటవీ భూములు ఆక్రమణలకు గురయ్యాయి

## - సముద్రతీరంలో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ భూములు రొయ్యలగుంటలుగా మారాయి

**నెల్లూరు అగ్రికల్చర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో సుమారు 5000 ఎకరాలు సముద్ర తీర ప్రాంత భూములు ఆక్రమణలకు గురయ్యాయని భారతీయ జనతా పార్టీ నేత మిడతల రమేష్ వెల్లడించారు. దీనిపై ఆయన సోమవారం ఆంధ్రప్రదేశ్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ కు మంగళగిరిలో బీజేపీ నేతలతో కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని తీర ప్రాంత భూములను కాపాడాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు. అటవీ చట్టాలకు విరుద్ధంగా ఆ భూములను వైట్ కలర్ నేరగాళ్లు తమ సొంత భూములుగా లీజులకు ఇస్తున్నారని, పాలకుల అండదండలతో రెవెన్యూ, విద్యుత్ అధికారులు చట్టాల ఉల్లంఘనకు పాల్పడ్డారని ఆ వినతిపత్రంలో తెలిపామన్నారు. నిషేధిత భూములలో అక్రమ విద్యుత్ కనెక్షన్లు నిరాటంకంగా కొనసాగుతున్నాయని, సీఆర్‌జెడ్ ప్రాంతంలోని మడ అడవులు, అటవీ భూములలో విషపూరిత రసాయనాలు వాడడం వలన ప్రకృతి సహజసంపద నాశనం అవుతోందన్నారు. నెల్లూరు జిల్లాలోని విడవలూరు మండలం వరిణి- ఊటుకూరు, రెవెన్యూ ఏరియాలో తీర ప్రాంత తాబేలు గుడ్లు పెట్టే ప్రాంతాలు ధ్వంసం అయ్యాయని పేర్కొన్నట్లు తెలిపారు. భూగర్భ జలాలు కలుషితమయ్యాయని సముద్ర తీరంలో నీళ్లు కలుషితమై మత్స్య సంపద యొక్క లార్వా చాలా వరకు నశించిందని అటవీ సంపద ఆక్రమణల వలన వాతావరణ సమతుల్యత, జీవవైవిద్యం ధ్వంసం అయ్యాయన్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడడం కోసం అటవీ చట్టాలకు అనుగుణంగా ఆక్రమణలు తొలగించాలని రమేష్ వినతి పత్రంలో పేర్కొన్నామని చెప్పారు.



# కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో

# మహిళల సంక్షేమానికి మొండిచెయ్యి

**నెల్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త -వైద్యం** మేనిఫెస్టోలో చెప్పిన హామీకి కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించలేదని రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఎన్నికలకు ముందు పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తాను బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అంటూ అని కబుర్లు చెప్పి ఇంటి ఇంటికి బాండ్లు పంపిణీ చేశారు. చంద్రబాబు ఆ మాటలను నిలబెట్టుకోవడంలో మాత్రం ఎప్పుడూ వెనుకడుగే ప్రజలను మల్లి మోసం చేసిన కూట మి. యాబై ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు పెన్షన్ అన్నారు. తీరా చూస్తే బడ్జెట్లో రూపాయి కేటాయించలేదు. దీంతో బాబు మాటలు.. నీటి మూటలు అని మరో మారు రుజువైంది. సంక్షేమం మా ప్రాధాన్యం అని చెప్పుకున్న చంద్రబాబు ఈ ఇరవై నెలల్లో ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదని శాసన సభ సాక్షిగా టీడీపీ అంగీకరించింది. మొత్తానికి బాబు చేసింది మోసం అని మెల్లగా ప్రజలకు అర్థం అవుతోంది. ద్వాక్రా మహిళలకు 10 లక్షల సున్నా వడ్డీ రుణాలకు ఎగనామం. ఆడ బిడ్డ నిధి కింద ఏటా రూ.1500 ఇస్తామని హామీ లిచ్చిన బాబు బడ్జెట్లో మాత్రం ఆ పథకానికి రూపాయి కేటాయించలేదు. దీంతో మహిళలను చంద్రబాబు నిండా మోసం చేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 అనన‌న కూటమి 3వ బడ్జెట్‌లో యువతకు నిరాశే. పేదల గృహ నిర్మాణంపైనా బడ్జెట్‌లో నిర్లక్ష్యం ప్రతి పేదవాడికి 2 సెంట్లు ఇంటి స్థలం ఇస్తామన్నారు. ఈ రోజుకి ఒక్క పేద కుటుంబానికి కూడా ఇంటి పట్టా ఇవ్వని ప్రభుత్వం వైఎస్ జగన్ హయాంలో చేపట్టిన ఇళ్లను కూడా పూర్తి చేయని ప్రభుత్వం. బడ్జెట్‌లో ఇంటి స్థలాల మంజూరు పై ప్రస్తావన చేయని ప్రభుత్వం వైఎస్ జగన్ హయాంలో పూర్తయిన 3 లక్షల ఇళ్లను తమ ఖాతాలో వేసుకున్న ప్రభుత్వం రాష్ట్రంలో సర్కారు స్కూళ్లకు వైఎస్ జగన్ హయాంలోనాడు నేడు పథకం కింద స్కూళ్ల పునరుద్ధరణకు రూ.7800 కోట్లు కేటాయిస్తే కూటమి ప్రభుత్వం బడ్జెట్లో కేవలం రూ.150 కోట్లతో సరిపెట్టారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తే నేడు కూటమి పాలనలో నిర్వీర్యం చేసే దిశగా బడ్జెట్లో నిధుల కేటాయింపులు, ఆరోగ్య బకాయిల ఊసేలేదు. అరకొర సంక్షేమ పథకాలకు కూడా నిధుల్లో కోతలే. అన్ని వర్గాల ప్రజల్ని ఉద్యోగస్తులను సైతం మోసం చేసిన కూటమి బడ్జెట్.



# 17న జాతీయ నులిపురుగుల కార్యక్రమం

ఇందుకూరుపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త మైపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 2వ సంవత్సరం వయస్సు నుండి 19 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల మొత్తం 6476 మంది ఉన్నా రని, వారందరికి సంబంధిత అంగన్‌వాడీ సెంటర్‌లకు, ఎలిమెంటరీ స్కూల్, హైస్కూల్‌లకు ఆల్బెండజోల్ మందులు పంపిణీ చేయడం జరిగిందని డాక్టర్ పి.శ్రావణి తెలిపారు. డాక్టర్ పి.శ్రాణి మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం రోజున ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వలన కలిగే ఉపయోగాలు, ఏ వయస్సు పిల్లలకి ఎంత మోతాదు తీసుకోవాలి అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలగు విషయాలకు సంబంధించిన మండల స్థాయి అధికారులకు అధికారిక వీడియోలను చేరవేయడం జరిగిందని డాక్టర్ పి.శ్రావణితెలిపారు. ఈకార్యక్రమంను ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, వైద్య సిబ్బంది సహకారంతో విజయవంతం చేయాలని కోరారు.

# మృతి చెందిన ఖాతాదారుని కుటుంబానికి బీమా క్లెయిమ్ అందజేత

**నెల్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త-వైద్యం** : గుడిపల్లిపాడు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మృతి చెందిన ఖాతాదారుని కుటుంబానికి గృహ రుణ భీమా క్లెయిమ్ అందజేయబడింది. సిరిగార్డెన్స్ నివాసి(పెద్ద చెరుకూరు) ఎస్‌కే ముజాహిద్ అలీ(36) గుడిపల్లిపాడు యూనియన్ బ్యాంకునుండి సుమారు రూ.15లక్షల గృహరుణం 30నవంబర్ 2024న పొందారు. ఆ సమయంలో యూనియన్ బ్యాంకు అనుబం ధ సంస్థ అయిన సుడ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ద్వారా లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. దురదృష్టవశాత్తు ఆయన 11 నవంబర్ 2025న ఎన్టీఆర్ నగర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. బ్యాంకు నిబంధనల ప్రకారం గుడిపల్లిపాడు బ్రాంచ్ మేనేజర్ ఎస్‌విసుభాష్ సంబంధిత నివేదికను ఉననతాధికారులకు సమర్పించారు. నివేదిక పరిశీలన అనంతరం సుడ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ గృహ రుణానికి సంబంధించిన సుమారు రూ.15లక్షల భీమా క్లెయిమ్‌ను ఆమోదించింది. ఈ క్లెయిమ్ చెక్కును, రుణ రద్దు పత్రాన్ని జిల్లా యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్ బందారు శ్యాం ప్రసాద్, డిప్యూటీ రీజనల్ హెడ్ బి.వేణుగోపాల్, ఆర్ఎల్‌పీ హెడ్ జి.సురేష్, బ్రాంచ్ మేనేజర్ ఎస్‌వీ సుభాష్ సోమవారం ఉదయం సిరి గార్డెన్స్‌లో మృతుని సోదరి ఎస్‌కే గౌసియా సుల్తానాకి అందజేశారు. అధికారులు మాట్లాడుతూ గృహరుణాలకు భీమా తీసుకోవడం వల్ల ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కుటుంబానికి ఆర్థిక భద్రత కలుగుతుందని పేర్కొన్నారు.



# బొమ్మరాజు చెరువులో నేత్ర వైద్య శిబిరం

**వింజమూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మరాజు చెరువు గ్రామంలో వీపీఆర్ నేత్ర కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సోమవారం ఈ శిబిరంను సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు యాదవ్ మండల పార్టీ కన్వీనర్ గూడా నర్సా రెడ్డి ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్ యాదవ్



సొసైటీ డైరెక్టర్ కోడూరు నాగిరెడ్డిలు సందర్శించి శిబిరం విజయవంతం అయ్యేందుకు ప్రజలకు అవగాహన కల్పించారు. వేమిరెడ్డి దంపతులు గొప్ప మనసుతో వెనుకబడిన నియోజకవర్గమైన ఉదయగిరిలో ఈ శిబిరాన్ని ప్రారంబించి వేలాదిమందికి వైద్య పరీక్ష నిర్వహించి పెద్ద ఎతునతన కళ్ళజోళ్లను అందిస్తున్నారన్నారు. కంటి సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరూ ఈ శిబిరాన్ని సద్వినియోగపరుచుకుని తమ కంటిచూపును మెరుగుపరుచుకోవాల్సిందిగా వారు కోరారు. ఈ శిబిరానికి 260 మంది హాజరు కాగా పరీక్షల అనంతరం 130 మందికి కళ్ళజోళ్ళను అందించారు. ఈ కార్యక్రమంలో దుద్దిగుంట శ్రీనివాసులురెడ్డి, చల్ల మాల్యాద్రి, తేళదాల కృష్ణయ్య, చల్లా యానాదయ్య, యూనిట్ ఇన్‌చార్జి కొండపల్లి వెంకటేశ్వరనాయుడు, ఎస్సీ సెల్ నాయకులు ఆరికొండ శ్రీనివాసులు, ఎన్నపల్లి పెంచలరావు తదితరులు ఉన్నారు.

# శనగ రకంపై క్షేత్ర దినోత్సవ కార్యక్రమం

**వింజమూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ నెల్లూరు విశ్వ విద్యాలయ కృషి విజ్ఞాన కేంద్రం వింజమూరు మండలంలోని గుండెమడకల గ్రామంలో రైతులకు నూతన నంద్యాల గ్రామ్-776 శనగ రకాన్ని ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాల కార్యక్రమం లో భాగంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు సమన్వయకర్త డాక్టర్ జి.లలిత శివ జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా నంద్యాల గ్రామ్ - 776 రకం లక్షణాలు, అధిక దిగుబడి సామర్థ్యం, వ్యాధి నిరోధక, శాస్త్రీయ సాగు



విధానాలపై రైతులకు వివరంగా అవగాహన కల్పించగా ప్రదర్శన క్షేత్రాలను సందర్శించి రైతులు నిపుణులతో పరస్పర చర్చలు జరిపారు. నంద్యాల గ్రామ్ 776(ఎన్‌బీఈజీ 776) శనగ రకం 2022 సంవత్సరంలో విడుదలైంది. 2022లో విడుదలైన ఈ రకం 95-105 రోజుల్లో కోతకు వస్తూ, వర్షాధార పరిస్థితుల్లో ఎకరానికి 7-8 క్వింటాళ్లు, ఒకటి లేదా రెండు నీటి తడులు అందించినప్పుడు 10-12 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధ్యమవుతుందని తెలిపారు. 100 గింజల బరువు 25 గ్రాములు ఉండడం మొక్కలు సాధారణంగా 45-50 సెం.మీ ఎత్తు పెరగడం, నేల నుంచి మొదటి కాయ 33.3 సెం.మీ ఎత్తులో ఏర్పడటం వల్ల ఈ రకం నేరుగా యంత్ర కోతకు అనువుగా ఉంటుంది. జిల్లాలో రబీ సీజన్‌లో సుమారు 8500 ఎకరాల్లో శనగ సాగు జరుగుతుండగా, ఎక్కువ మంది రైతులు 1999లో విడుదలైన జేజీ 11 రకాన్ని సాగు చేస్తున్నారు. గుండెమడకల గ్రామ రైతు చీమల వెంకటేశ్వర్లురెడ్డి పొలంలో నిర్వహించిన ప్రదర్శనలో జేజీ-11 రకం ఎకరానికి 6.0 క్వింటాళ్లు దిగుబడి ఇవ్వగా, నంద్యాల గ్రామ్-776 రకం 8.0 క్వింటాళ్లు దిగుబడి వచ్చిందని తెలిపారు. కొత్త రకంలో అనేక కాయల్లో రెండు గింజలు ఉన్నట్లు రైతులు తెలిపారు. ప్రదర్శనలో జేజీ -11 రకంలో 13 కొమ్మలు, 48 కాయల, 100 గింజల బరువు 22 గ్రాములు ఉండగా, నంద్యాల గ్రామ్-776 రకంలో 14 కొమ్మలు, 55 కాయలు, 100 గింజల బరువు 25 గ్రాములు నమోదయ్యాయి. నంద్యాల గ్రామ్-776 రకం సాగుతో దిగుబడిలో 1-2 క్వింటాళ్లు అధికంగా లభించడంతో పాటు, ఎకరానికి సుమారు 2500 వరకు కోత వ్యయం తగ్గి, 8000 నుంచి 13500 వరకు నికర లాభం పెరిగే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఏ.వాసు, ఏఈఓ జి.మనోహర్, కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు సేద్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్ కే.కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ రైతులు ఈ కొత్త రకం లాభదాయకమని అభిప్రాయపడి, రాబోయే సీజన్లో విస్తృతంగా సాగు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉన్నారు.

# ఆర్ఎస్ఆర్ లో అడ్వాన్స్‌డ్ ఐటీ స్కిల్స్ ట్రైనింగ్ సెంటర్

**బిట్రగుంట ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామి రెడ్డి సుబ్బ రామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నాడు ఐసీటీ అకాడమీ సహకారంతో అడ్వాన్స్‌డ్ ఐటీ స్కిల్స్ ట్రైనింగ్ సెంటర్ ఆఫ్ డిజిటల్ ఎక్సలెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబ డింది. ఈ కార్యక్రమం ఐసీటీ అకాడమీ వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంవల్ల విద్యార్థులకు పరిశ్రమలకు అనుగుణమైన డిజిటల్ నైపుణ్యాలను అందించడం ఈ కేంద్రం ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసీటీ అకాడమీ రిలేషన్‌షిప్ మేనేజర్ నాగేశ్వరయ్య, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డి. ప్రశాంత్ లు పాల్గొని ప్రసంగిస్తూ ఈ తరహా కార్యక్రమాల వల్ల విద్యాసంస్థలు పరిశ్రమల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తూ విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంచుతాయని పేర్కొన్నారు. అలాగే ఈ ట్రైనింగ్ సెంటర్ ద్వారా విద్యార్థులకు ఆధునిక డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాలపై ప్రయోగాత్మక శిక్షణ అందించబడుతుందనీ, భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలను పొందడానికి దోహదపడుతుం దని తెలిపారు. అలాగే రెడింగ్టన్ ఫౌండేషన్ వంటి ప్రముఖ సంస్థలలో ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా మార్గాలను సుగమం చేస్తుంది. ఈ ట్రైనింగ్ కార్యక్రమంలో మొత్తం 60 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. ఆర్ఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ డిజిటల్" అవార్డు ప్రదానం చేయబడింది. డిజిటల్ రంగంలో ప్రతిభను పెంపొందించడంలో కళాశాల చేస్తున్న కృషికి ఇది గుర్తింపుగా లభించింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ఐసీటీ అకాడమీకి కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేసింది. భవిష్యత్తులో కూడా విద్యార్థులను గ్లోబల్ స్థాయిలో పోటీ చేయగల నైపుణ్యాలతో తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్. రెడ్డి, ఐక్యూఏసీ ఐఏసీ అధ్యక్షులు డా. బి. సత్యనారాయణ రెడ్డి, ఏవో ఆర్ వి రమణారెడ్డి,అన్ని విభాగాల అధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**వింజమూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** వింజమూరులోని వైఆర్ జూనియర్ కళాశాల సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగి వ్యక్తి చనిపోయిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఏఎస్‌పేట మండలం రాజవోలు గ్రామానికి చెందిన కూరపాటి లక్ష్మీ సురేష్ దంపతుల కుమారుడైన కూరపాటి సురేంద్ర(27) వింజమూరులోని అపోలో ఫార్మసీలో రెండు నెలల క్రితం విధుల్లో చేరారు. సోమవారం విధి నిర్వహణలో భాగంగా మధ్యాహ్నం ఒంటిగంట



డ్యూటీకి హాజరై సాయంత్రం సమయంలో షాపు వద్ద నుండి పల్సర్ బైక్ పై బయలుదేరాడు. బంగ్లా సెంటర్‌కు వస్తుండగా మధ్యలో వైఆర్ జూనియర్ కళాశాల సమీపంలో స్పీడ్ బ్రేకర్ దాటి వస్తూ తిరిగి రోడ్డు ఎక్కే సందర్భంలో స్కిడ్ అయి పడిపోగా వెనుక వైపు నుంచి వస్తున్న ఉదయగిరి డిపో బస్సు అతని మీదుగా ఎక్కి పోవడంతో అక్కడికక్కడే మృతి చెందారని స్థానికులు తెలిపారు. స్థానికులు హుటాహుటీన స్థానిక ప్రైవేటు వైద్యశాలకు తీసుకువెళ్లగా వైద్యాధికారి పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు ధృవీకరించారు. పోస్టుమార్టం నిమిత్తమై మృతదేహాన్ని ఆత్మకూరుకు తరలించారు. సంబంధిత విషయమై పోలీసులు వైద్యశాలకు చేరుకుని సమాచారం సేకరించారు. మృతునికి భార్య, రెండు సంవత్సరాల పాప ఉన్నారు.

# నేషనల్ వార్మింగ్ డే పై అవగాహన

ఉదయగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉదయగిరిలోని బీసీ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అలాగే ప్రైవేటు స్కూల్ గోమతి స్కూల్ నందు సోమవారం చేతులు పరిశుభ్రత గురించి అలాగే డీ వార్మింగ్ మాత్రలు ఎలా మింగాలి అనే అంశంపై స్కూల్ పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల పిల్లలకు సగం టాబ్లెట్ చూర్ణం పొడి చేసిన రెండు చెంచాల మధ్య నలిపివేయాలి రెండు నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు పూర్తి టాబ్లెట్ సొర్నం పొడిచేసి సెంచల మధ్య నలిపివేయాలి 3 నుంచి 18 సంవత్సరాలు పూర్తిగా వారికి టాబ్లెట్లు నెమిలి కొద్దిపాటి నీళ్లతో మింగవలెనని చెపాలి. 17వ తేదీ సాయంకాలంలో లోపల టాబ్లెట్లు పంపిణీ జరగలవలెనని ఆన్‌లైన్ నమోదు చేయాలని తెలిపారు. ఈ టాబ్లెట్లను ఇంటికి ఎవరు ఇవ్వకూడదని ఒక వేళ ఇస్తే వాళ్లపైన యాక్షన్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చెన్నయ్య, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిసి నాయకులు ఐలాపురం వెంకయ్య సంతాపసభ





**బుచ్చి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర శాలివాహనం సంఘం అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌సి ఐలాపురం వెంకయ్య సంతాపసభను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షులుగా శాలివాహన సంఘం బుచ్చి మండల కోశాధికారి పెట్లూరు కృష్ణయ్య వ్యవహరించారు. ముఖ్య అతిధులుగా ఆర్యవైశ్య సంఘంనాయకులు ఎం.వి శేషయ్య బిసి సంఘనా యకులు మాలెపాటి కొండయ్య,పొదలకూరు వెంకట సుబ్బయ్య, ఆలూరు వెంకటశేషయ్య, కావలి వెంకటేశ్వర్లు, ఆలూరు శ్రీనివాసులు, దేవరకొండ చినపెంచలయ్య, ఆలూరు నాగవేణి మండల కమిటి సభ్యులు వ్యవహరించారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు మాట్లాడుతు ఐలాపురం వెంకయ్య దార్శినికతను కొనియాడారు. సమా జంలో బిసి అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. గతంలో వివిధ బిసి కులాలకు సం బందించిన పెడరేషన్స్ ఏర్పాటులో ఆయన చేసిన కృషిని కొనియాడారు. పేద కుటుంబంలో నుండి వచ్చిన ఆయన అంచలంచలుగా ఎదుగుతు బిసిలకు అండగా నిలిచారని ఆయన చేసిన సేవలు ఎప్పటికి మరచిపోలేమని అన్నారు. ఆయన నిరాడంభరత నేటి తరానికి ఆదర్శమని అన్నారు. బట్రాజు సంఘం నాయకులు జొన్నలగడ్డ వెంకమ రాజు మాట్లాడుతు గతంలో ఆయనకు సిపిఎం పార్టీ తో ఉన్న సత్సంబందాల గురించి గుర్తు చేసుకున్నారు. పద్మశాలి సంఘం నాయకులు కాసా శ్రీనివాసులు మాట్లాడుతు బిసి కులాలకు ఐలాపురం వెంకయ్య చేసిన సేవలు నేటి తరం గుర్తు పెట్టుకొని ఆయన అడుగుజాడలలో నడవాలని అన్నారు. ఆయన పార్టీలకు అతీతంగా బిసిల సంక్షేమకోసం ఎనలేని సేవలు చేశారని ప్రశంసించారు. రజిక సంఘం నాయకులు గంజం పెంచల ప్రసాద్ మాట్లాడుతు పేద కుటుంబంలో పుట్టిన వెంకయ్య తోటి పేదప్రజల కష్టనష్టాలు తెలుసుకొని వారి అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. ముదిరాజ్ సంఘం నాయ కులు గండి రఘురామయ్య మాట్లాడుతు బిసి కులాలకు వెంకయ్య చేసిన సేవలు కొనియాడారు. భవానాబు షీశ్వర దేవస్థానం అద్యక్షులు మిట్టదొడ్లబాబు,యాదవ సంఘంనాయకులు చల్లకొలుసుమల్లికార్జున, పద్మశాలీ సంఘం నాయకులు పోలిశెట్టి నరయ్య పలువురు బిసి సంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోషకాహారంపై శిక్షణ



**కోట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** కోట ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం అంగన్‌వాడీ సహాయకులకు విజయవాహిని ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రోగ్రాం అసోసియేట్ కె.హైమావతి మాట్లాడుతూ ఆహారంలోని రకాలు, పాలు నూనె, ఉప్పు, గోధుమ, బియ్యం, వాటిలోకలిపే పోషకాలను గురించి వివరించారు. విటమిన్లతో కూడిన పోషకాలను పిల్లలకు ఇవ్వాలని సూచించారు. శరీరానికి రక్షణ కల్పించే ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చేతులు శుభ్రం.. ఆరోగ్యం భద్రం



**కోట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** ఒక మాత్ర చిన్నారుల ఆరోగ్య భవిష్యత్‌కు శ్రీరామరక్ష. ఎన్నో అనారోగ్య సమస్యల నుంచి కాపాడే సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తుంది. నులి పురుగులు చిన్నారులను శక్తి హీనులుగా మార్చేస్తుందని కోట మండలం చిట్టేడు ఆరోగ్య ఉపకేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు అన్నారు. సోమవారం వివిధ గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు, అంగన్‌వాడీ కేంద్రాలకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. మండలంలో 9,500 మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు. ఈ మాత్రలు అన్ని విధాలుగా ఆరోగ్యాన్ని రక్షణ కల్పిస్తాయని తెలిపారు. ఈ నెల 17న అంగన్‌వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో నులి పురుగుల నివారణ ( నేషనల్ డీ వార్మింగ్ డే) దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి నాగరాజు చెప్పారు. 1-19 ఏళ్ల వయస్సులోపు వారందరికీ ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనివార్య కారణాలతో మాత్రలు అందని విద్యార్థులకు ఈ నెల 24న పంపిణీ చేస్తామన్నారు.

## బస్సులు రద్దుతో ప్రయాణికుల ఆందోళన



**కోట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** వాకాడు ఆర్టీసీ డిపో బస్సులను శ్రీశైలంలో మహాశివరాత్రి వేడుకలకు పంపడంతో సమయానికి బస్సులు రాకపోవడంతో కోట ఆర్టీ సీ బస్టాండు వద్ద సోమవారం ప్రయాణికులు ఆందోళనకు దిగారు. వివిధ గ్రామాల ప్రయాణికులు ఉదయం 7.30 గంటలకు నెల్లూరు, గూడూరు ప్రాంతాలకు వెళ్లడానికి బస్టాండుకు చేరుకున్నారు. అయితే రెండుగంటల పాటు బస్సులు లేకపోవడంతో డిపో అధికారుల తీరుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలానికి బస్సులను పంపే ముందు అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అంతేకాకుండా కోట, గూడూరు మార్గాల్లో పల్లె వెలుగు బస్సులను ఆశ్రయించాల్సి వచ్చింది. ఆ బస్సులు కూడా రద్దీగా ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఈ విషయమై వాకాడు డిపో మేనేజర్ చినపెంచలయ్యను 'ప్రభాతవార్త' వివరణ కోరగా డిపో నుంచి 13బస్సులను శ్రీశైలానికి పంపినట్లు తెలిపారు. మంగళవారం ఆ బస్సులు తిరిగి వస్తాయని, ప్రయాణికులు సహకరించాలని కోరారు.

## ముస్లిం రేషన్ కార్డుదారులను గుర్తించాలి : తహశీల్దార్



**విడవలూరు, ఫిబ్రవరి 16 ప్రభాత వార్త :** వచ్చే నెల 20 తేదీన రంజాన్ పండుగ సందర్భంగా రేషన్ షాప్ డీలర్లు ముస్లిం రేషన్ కార్డుదారులను గుర్తించి ఒక ప్రక్రియ సిద్ధం చేయాలని చేయాలని తహశీల్దార్ కె. చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఊటుకూరు గ్రామానికి చెందిన 16వ రేషన్ షాపు డీలర్ మురళి ఇటీవల కాలంలో మృతిచెందాడు ఆయనకు సంతాపం తెలిపారు.సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో రేషన్ షాపు డీలర్లతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతినెల 25వ తేదీన వికలాంగులకు, వృద్ధులకు రేషన్ సరుకులు ముందస్తు పంపిణీ చేయాలి, మిగిలిన వారికి యధావిధిగా అందజేయాలని డీలర్లకు సూచించారు. డీలర్ సమావేశానికి హాజరుకాని 7 మంది డీలర్లకు నోటీసులు జారీ చేశామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ స్వర్ణలత , ఆర్ ఐ అబ్దుల్ సలాం,డీలర్లు పాల్గొన్నారు

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం



**ఉదయగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాసనయత పై సోమవారం గురుకుల పాఠశాల యందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ షేక్ నజీర్ మాట్లాడుతూ నాబార్డు సౌజన్యంతో కళా బృందంతో కలిపి బ్యాంకు పథకాలపై సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి పొదుపు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్‌లు బ్యాంకు మేనేజర్లు షేక్ చిన్న కాశీం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం జగదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 17వ తేదీ నిర్వహిం పబడే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ బ్రహ్మేశ్వరనాయుడు డాక్టర్ కిషోర్ కుమార్ తెలియజేశారు. రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపునొప్పి వికారం, వాంతులు, విరోచనాలు బరువు తగ్గడం లాంటి ప్రధాన సమస్యలతో ఎక్కువ మంది చిన్నారులు, కిషోర్ బాలలు బాధపడుతున్నారని, ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని వీటన్నింటికి చెక్ పెట్టాలంటే రేపు 17వ తేదీ మంగళవారం జాయతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రామ్ మాత్రలు అన్ని అంగన్‌వాడీలు పాఠశాలలో కళాశాలలో ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని వాటిని సకాలంలో పిల్లలకు మింగించడం మనందరి బాధ్యత అని అన్నారు. జగదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1-19 సంవత్సరాల పిల్లలకు మిగించాల్సి ఉందని అన్నారు. ఈ రోజు మెడికల్ ఆఫీసర్లు పీహెచ్‌సీలో, పల్లిపాడులో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సుధాకర్‌రావు, హెల్త్ సూపర్‌వైజర్లు రమా, సతీష్ బాబు, ఫార్మసీ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎల్‌టి హైమావతి, హెల్త్ అసిస్టెంట్ మాధవ, ఏఎన్ఎం చంద్రకళ, సీహెచ్‌ఓలు కమల, విద్యాసారిక, నందిని, వైద్య సిబ్బంది ఆశ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కలెక్టర్ సార్ సబ్ డివిజన్ రద్దు చేసి మాకు న్యాయం చేయండి

### - కలువాయి గ్రామనికి చెందిన ఒక కుటుంబం ఆవేదన



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలువాయి మండలం కలువాయి గ్రామానికి చెందిన చల్ల శివకుమార్ రెడ్డి, వారి కుటుంబికులు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని ఆయనకి వివరించారు. వివరాల్లోకి వేళ్తే కలువాయి గ్రామంలో వంశ పరంపరంగా వస్తున్న తమ పొలమును పట్టా నెంబర్ 233లో సర్వేనెంబర్‌లు 788, 789, 790, 793, 794,795, 798లలో 2024లో అప్పటి రెవెన్యూ అధికారులు అక్రమంగా చేసిన సబ్ డివిజన్‌ను రద్దుచేసి, తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌ని వేడుకున్నారు. కలువాయి గ్రామంలో కలువాయమ్మ నగర్ వెంచర్‌లో ఫ్లాట్లు కొనుగోలు చేసి మోసపోతున్నరని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాధితులు చల్లా శివారెడ్డి, చల్ల గోపాల్ రెడ్డి, చల్లా కృష్ణారెడ్డి, చల్లా రాజేశ్వరి, చల్లా కుటుంబ సభ్యులు అర్జీ సమర్పించారు. 788, 789, 790, 793, 794, 295, 798ల సర్వే నంబర్లలోని మొత్తం విస్తీర్ణంతో 24.58 సెంట్లలో ఉమ్మడిగా 1/4వ వంతు భాగంలో (6.15 సెంట్లు), ఈ పొలం సుమారు 70 సంవత్సరాల నుండి బీడుగా ఉన్నదని. 1985 సంలో పైన తెలిపిన 7 సర్వ నంబర్‌లలో 788, 789, 795లలో దక్షిణ కాలువ కొరకు భూ సేకరణ జరిగి 2.23 సెంట్లు పొలంను కాలువకు ఇచ్చామని భూ సేకరణ 3 సర్వేనంబర్లలో జరిగినప్పటికీ పైన తెలిపిన 7 సర్వేనంబర్లలో గల మొత్తం బాగస్తులు వారి వాటాకు తగట్లుగా గవర్నమెంట్ ఇచ్చిన డబ్బులు తీసుకొన్నట్లు, దక్షిణ కాలువ అనుకని ఉన్న పొలము మూడు బాగాలుగా విభజన జరిగినట్లు అందులో దక్షిణ కాలువ 3.23 సెంట్లు, కాలువ ఇవతల రోడ్డుకు దగ్గరగా 4.140 సెంట్లు, కాలువ దాటాక దారి లేని పొలము 16.95 సెంట్లు, రోడ్డుకు దగ్గరగా వచ్చిన 4.40 సెంట్ల పొలంను 7 సర్వే నంబరలోని బాగస్తులు అందరూ తమతమ వాటులకు తగ్గట్టుగా అందరి సమ్మతితో . బాగపంపిణీ చేసుకున్నారు. తరువాత 1996 సంవత్సరాలలో పాస్ బుక్ జారి చేసారని, కుటుంబమునకు కాలువ అవతాల వైపున గల ఉమ్మడి ఆస్తిలో 4.60 సెంట్ల పొలము వచ్చినట్లు, ఇటీవలి కాలంలో మా బాగస్తులలో కొంత మంది దగ్గర చల్లా వెంకట కృష్ణ రెడ్డి, చల్లా శ్రీలత, రమాదేవి అనువారు పొలంను కొనుగోలు చేసి కలువాయమ్మ నగర్ అను పేరుతో వెంచర్ ఏర్పాటు చేసారని, రెవెన్యూ అధికారులకు చేతులు తడిపి ఇస్తానుసారంగా సబ్ డివిజన్ ఏర్పాటు చేసి మాకు అన్యాయం చేశారని అర్జీ నందు పేర్కొన్నారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని వారు కలెక్టర్‌ని వేడుకున్నారు.

## వైభవంగా గ్రామోత్సవం



**కోవూరు ఫిబ్రవరి16 ప్రభాతవార్త :** మండలం జమ్మిపాలెం గ్రామంలో వెలసి ఉన్న మృత్యుం జయేశ్వర ఆలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిం చారు. ఆలయ ధర్మకర్త ఆచారి రాజాచారి ఆధ్వర్యంలో స్వామివారికి అబి. షేక పూజలు సాంప్రదాయబద్దంగా నిర్వమించారు. శివ పార్వతుల కల్యాణ కార్యక్రమాన్ని కడుకమ నీయంగా నిర్వహించారు. అనంతరం స్వామివారు జమ్మిపాలెం పురవీధుల్లో సోమవారం తెల్లవారుజాము వరకు ఊరేగారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ ధర్మకర్తలు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు ఫిబ్రవరి16 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో మాఘమాస త్రయోదశి పర్వదినం సందర్భంగా స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. శివభక్త బృందం సభ్యులు సురేష్, మోహన్, సుకుమార్, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## రేషన్‌షాపుల్లో ఐదవతేది నాటికే సరుకులు లేవని చెప్పటం దురదృష్టకరం



**కావలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** రేషన్‌షాపుల్లో ఐదవ తేది నాటికే పరుకులు లేవని చెప్పడం దురదృష్టకరమని బిజెపి రాష్ట్ర నాయకులు కంచర్ల మురళీక్రిష్ణనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సోమవారం మురళీమక్రిష్ణనాయుడు ఆర్డీఓకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కేంద్రంలో నరేంద్రమోడీ,రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డబుల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధి పథంలో నడుస్తున్న సమయంలో కొద్దిమంది అధికారుల అలసత్వం వల్ల నియోజకవర్గంలో ముఖ్యంగా కావలి పట్టణంలో పేద ప్రజలకు అందాల్సిన రేషన్‌సరుకులు ప్రతినెల 5వ తేది నాటికి అయిపోయాయని చెప్పడం దురదృష్టకరమని ప్రతి రేషన్‌షాపు కనీస పనిదినాలు 20రోజులు పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బినామీలుగా రేషన్ షాపులు నడుపుతూ పేద ప్రజలకు నానా ఇబ్బందులు సృష్టిస్తున్న రేషన్ డీలర్లపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. కావలి అక్రమ రేషన్ బియ్యానికి అడ్డాగా మారడం దురదృష్టకరమని అధికారులు పలుమార్లు విన్నవించిన చర్యలు శూన్యం అన్నారు. రేషన్ డీలర్లు ఒక సమయం అనేది లేకుండా వారి ఇష్టానుసారం వారికి ఇష్టం వచ్చినపుడు షాపులు తీస్తూ మూసివేస్తూ జరుగుతుందని కనీసం ఈషాపు ఒక సమయం, ఇన్నిరోజులు ఉంటుందని సూచించే బోర్డులు కూడా లేవన్నారు. డీలర్లు మాయాజాలం నుండి పేద ప్రజలను కాపాడి సక్రమంగా సరుకులు అదేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవరహిస్తూ డీలర్ షిప్‌ను రద్దు చేసి సేవ చేసే నిరుపేదక నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని కోరారు.

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ



**కావలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం అని పాఠశాల హెచ్ఎం తోట వెంకటేశ్వర్లు తెలిపారు. కావలి మండలం సర్వయపాలెం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రదానోపాద్యాయులు ఆద్వర్యంలో సొసైటీ పర్ నేషనల్ ఇంటిగ్రేషన్ త్రూ రూరల్ డెవలప్‌మెంట్ అనే స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో సోమవారం భారీగా మామిడి, పనస, జామ, అరటి, బాదం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అనంతరం తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతని రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే మొక్కలు పెంచడం ఒకటే మార్గమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని సూచించారు. సంస్థ ప్రతినిధి గోపి మాట్లాడుతూ పాఠశాల పర్యావరణ పరిరక్షణలో భాగంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ఇందులో భాగంగానే విద్యార్థులను భాగస్వామ్యం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రమేష్, ఎన్.చెంచుయ్య,పి.శివరామయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఐలాపురం వెంకయ్య



**కావలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల కోసం కుమ్మరి కులస్తుల ఉన్నతి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప వ్యక్తి ఐలాపురం వెంకటయ్య అని కుమ్మరి సంఘం నాయకులు యేగూరి పెద పుల్లయ్య తెలిపారు. కావలి వైకుంఠపురం సెంటర్‌లో సోమవారం కావలి నియోజకవర్గం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ బీసి నాయకుడు ఏపి కుమ్మరి సంఘం అధ్యక్షులు కుమ్మరి సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య మృతి పట్ల ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా యేగూరి పెద్దపుల్లయ్య మాట్లాడుతూ ఐలాపురం వెంకయ్య మృతి పట్ల బిసి సమాజాన్ని కుమ్మరి కులస్థులను తీవ్రంగా కలచివేసిందన్నారు. కుమ్మరిసంఘం నాయకులు అడ్వకేట్ బెజవాడ అభిసాగర్ మాట్లాడుతూ భివిష్యత్తులో ఐలాపురం వెంకయ్యని స్పూర్తిగా తీసుకొని బీసీల ఆత్మగౌరవం కోసం కుమ్మర్లు అభ్యున్నతి కోసం రాజీలేని పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో కుమ్మరిసంఘం నాయకులు బెజవాడ ఏడుకొండలు, బెజవాడ రవీంద్ర గుడ్లూరి మాల్యాద్రి యేగూరి చిన్నపుల్లయ్య, కొర్రపాటి బాలయ్య, బెజవాడ సప్తగిరి, మన్నేపల్లి తిరుపాలు, మన్నేపల్లి భాస్కర్, మన్నేపల్లి పెంచలయ్య, నాగేశ్వర్‌రావు, యేగూరి బాబీ, బెజవాడ వేణుమాదవ్, బీసి నాయకులు అద్దంకి ప్రభాకర్‌నాయుడు, పరిశుద్దరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రిక్షాలను సిద్ధం చేసి పంపిణీ చేస్తాం : ఎంపీడీవో



**కొడవలూరు,ఫిబ్రవరి16 ప్రభాతవార్త:** మండలంలోని 24 పంచాయితీలకు చెత్త సేకరణ సంబంధించి స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర నూతన రిక్షాలు సోమవారం ఎంపీడీవో కార్యాలయంకు చేరుకున్నాయి.వాటిని త్వరలోనే ఆయా గ్రామ పంచాయతీలకు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీడీవో వెంకటసుబ్బారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలానికి 26 చెత్త సేకరణ నూతన రిక్షాలు రెండు విభాగాలుగా రావడం జరిగింది. వాటిని సిద్ధం చేసి పల్లెపరిశుభ్రత మనందరి బాధ్యత కార్యక్రమం ద్వారా పంచాయతీలకు రిక్షాలను అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.

## గిరిజన ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష

**డాక్యుమెంట్ పోయినది**
దస్తావేజు నెం. 2280/1997 గా కొనుగోలు చేసిన ఆస్తికి ఒరిజినల్ డాక్యుమెంట్ తేది. 05.01.2026న కావలి జండాచెట్టు వద్ద జిరాక్స్ తీసుకుంటుండగా పోయినది. ఎవరికైనా దొరికినయెడల తెలియజేయగలరు.
**సోము రాజేశ్వరరెడ్డి.**
సెల్: 9490843329



నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త గిరిజన ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. అయితే గిరిజన హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని, హక్కులు సాధించేవరకు ఎట్టి పరిస్థితుల్లో విరమించేది లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా గిరిజన నేతలు బాపట్ల వెంకటపతి, తలపల జయవర్ధన్ విలేకరులతో మాట్లాడారు. తమ హక్కుల సాధనకై శాంతియుతంగా దీక్షలు చేస్తుంటే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నీచరాజ కీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అన్ని రకాలుగా భ్రష్టుపట్టించి, అడ్డ గోలు దోపిడీతో రాజ్యమేలుతున్నాడని, వీటన్నిటిని ఆ దేవుడు గమనిస్తూనే ఉన్నాడని జయవర్ధన్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఎమ్మెల్యేలను ప్రోత్సహించడం బాధాకరమన్నారు. ముఖ్యంగా గిరిజనుల హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని, గిరిజన ప్రజా సంఘాల ఐక్యవేదిక కు వస్తున్నా ఆదరణ ఓర్వలేక నిరాధార ఆరోపణలు చేస్తున్నార అన్నారు. ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా వ్యవహరించడం శోచనీయం అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం ఎన్నికల కమిషన్ తుంగలో తొక్కడం అత్యంత దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు లేని కబోదిలా వ్యవహరిస్తుందని ఆయన దుయ్యబట్టారు. పేదలకు ఒక న్యాయం, అగ్రవర్ణాలకు మరొక న్యాయం అంటూ ఆయన ప్రశ్నించారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా మా హక్కులను సాధించుకుని తిరుగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మా ప్రాణాల త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు పంట శ్రీనివాసులు రెడ్డి , గిరిజన నాయకులు ఏకశిరి మురళి, చేవూరు శ్రీనివాసులు, ఏకుల సుధీర్, బత్తెన లక్ష్మణ, శేఖర్, గందల రమేష్, సురేంద్ర, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## ఫింఛన్‌కు అర్హత ఉన్న మంజూరు కాలేదు.. కలెక్టర్ సార్



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కావలి మండలం ముసునూరుకు చెందిన మంచ్లపాటి అయ్యప్ప కుమారుడు దక్షిత్‌కు ఐదు సంవత్సరాలు పుట్టుకతోనే బుద్ధిమాద్యం,దివ్యాంగుడు మంచానికే పరిమితమయ్యాడు. అన్ని అర్హతలు ఉన్నా పింఛన్‌మందిర్ కావడంలేదని,జిల్లా కలెక్టర్‌కు సోమవారంవిన్నపించుకున్నారు.

## మేయర్ నోటిఫికేషన్ వెంటనే రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వేయాలి



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** 16 రోజులుగా గిరిజన నాయకులు మున్సిపల్ మేయర్ నోటిఫికేషన్ వేయాలని చేస్తున్న దీక్షకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కే సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నారప రెడ్డి కిరణ్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, గిరిజన సంఘాల నేతలు జయ వర్ధన్ రాష్ట్ర గిరిజన నాయకులు కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్ష మొదటి రోజుకు సంఘీభావం ప్రకటించారు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా 243 జెడ్ఏలో పేర్కొన్న విధంగా 30 రోజుల్లో ఖాళీ అయిన మేయర్ స్థానానికి నోటిఫికేషన్ వేయవలసిన బాధ్యత రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ పై ఉందని, స్వయంగా కలిసి ఆమెకు విజ్ఞప్తి చేసిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు, 74వ రాజ్యాంగ సవరణ ద్వారా 243 ఆర్టికల్ ప్రకారము అనేక దశాబ్దాల తర్వాత గతంలో యానాది మహిళకు మేయర్ పదవి వస్తే, ఎన్నో అవమానాలు, వివక్ష ఎదుర్కొన్నారని సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము స్థానిక సంస్థలకు రాజ్యాంగబద్ధ హోదా కల్పిస్తూ చర్యలు తీసుకుంటే, కూటమి ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, కాంట్రాక్టర్లు, పెత్తందార్ల చెప్పు చేతల్లో ఉండి ప్రజల హక్కులను కాలరాస్తున్నారు అని అన్నారు. ఓట్ల సమయంలో ఎస్సీ ఎస్టీ మైనారిటీ బిసి మహిళల వద్ద దొంగ ఏడుపులు ఏడ్చి ఓట్లు దండుకొని, గద్దెనెక్కిన తర్వాత ప్రజలను పీల్చుకు తింటున్నారని లీగల్ సెల్ చైర్మన్ సుధీర్ అన్నారు.

## విద్యా హక్కు చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయండి



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, అదనపు మెజిస్ట్రేట్ మొగిలి వెంకటేశ్వర్లుకి రాజ్యాంగం కల్పించిన విద్యాహక్కు చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని న్యాయవాది సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య వినతి పత్రం అందజేసిసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులలోని ఆర్టికల్ 21ఏ విద్యా హక్కు చట్టం ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాలలోపు బాలబాలికలకు ఉచిత నిర్బంధ విద్యను అందించి పెరుగుతున్న డ్రాప్ ఔట్స్‌ను తగ్గించి పాఠశాలలో విద్యార్థినులకు మౌలిక వసతులు కల్పించి జిల్లాలో బాలికలపై జరుగుతున్న ర్యాగింగ్ ఈవ్ టీజింగ్‌లపై కఠిన చర్యలు తీసుకుని మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఇటీవల బాలికలపై జరుగుతున్న సంఘటనలు పునరావృతం కాకుండా బడి బయట పిల్లలను బడిలో ఉండే విధంగా కృషిచేసి రాష్ట్రంలో జరగబోయే పబ్లిక్ పరీక్షల్లో జిల్లాను నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకొని బావి భారత పౌరుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, దేవి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్టరీ రైతులకు ఎంతో ఉపయోగకరం



**కోవూరు ఫిబ్రవరి16 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతు ఫార్మా రిజిస్టరీ చేసుకోవడం వలన ఉపయో గప డతాయని సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత అన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమ వారం ఆమె మాట్లాడుతూ పీఎం కిసాన్ నిధులు వారి వారి ఖాతాల్లో జమ కావాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజి స్టరీ ఎంతో అవసరమన్నారు. అదేవిధంగా ఈ పంట నమో దు చేసుకోవడం తప్పనిసరి అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఈ పంట నమోదు చేసుకున్న వారికే ప్రాధా న్యత కూడా ఉంటుందన్నారు. కోవూరు మండలానికి సంబంధించి 3586 సర్వే నెంబర్లు ఉండగా.. ఇప్ప టివరకు 3025 మంది ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. విడవలూరు మండలానికి సం బం ధించి 5434 గానూ 4224 మంది .. కొడవలూరు మండలానికి సంబంధించి 5490 గానూ 4390 మంది.. బుచ్చి మండలానికి సంబంధించి 5649 గానూ 4519 మంది.. సంగం మండలానికి 5434 గానూ 4118 మంది మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ పంట నమోదును ఈ నెల 25లోగా పూర్తి చేసేలా రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులకు సహకరించాలన్నారు.

## ప్రభుత్వం స్పందించకపోతే నిరాహార దీక్షలు తప్పనిసరి



**కోవూరు ఫిబ్రవరి16 ప్రభాతవార్త :** సహకార శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తాము చేస్తున్న పోరాటాలు ఆపేది లేదని ఉమ్మడి నెల్లూరు జిల్లా సహకార శాఖ అధ్యక్షుడు కొండూరు గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సొసైటీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ ఐక్యవేదిక పిలుపుమేరకు తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు నిరసనలు కొనసాగుతాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సహకారశాఖలో పనిచేస్తున్న ఉన్నతాధికారులు స్పం దించి తమ ఉద్యోగులదీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలన్నారు. ఐకమత్యంగానే ఈనిరసనలో పాల్గొంటున్నామన్నారు.

## 25% శాతం ఉచిత సీట్లు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు ఫిబ్రవరి16 ప్రభాతవార్త :** రానున్న 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యాహక్కు చట్ట ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లు పొందేందుకు మండలంలోని తల్లిదండ్రులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎంఈవో రహీమ్ అన్నారు. కోవూరులోని మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన మంచి అవకాశాన్ని తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలన్నారు. దీనికి సంబంధించిన సైమాచారం కొరకు మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రంలో సంప్రదించాలన్నారు.

## మోటారు సైకిల్ ఢీ.. వ్యక్తి మృతి



**ఉదయగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని అల్తూరి రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర వేగంగా వచ్చిన మోటారు బైక్ ఢీకొనడంతో జన్నతుల్ హుస్సేన్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు స్థానికంగా వాటర్ ప్లాంట్ నడుపుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటారు. అందరికి సుపరిచితుల వ్యక్తి కావటం ఉదయగిరి మండల వైసీపీ నాయకులు ఉదయగిరి పంచాయతీ ఉపసర్పంచ్ మృతుజ హుస్సేన్ తమ్ముడు కావడంతో ఉదయగిరి మొత్తం విషాధఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుని కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

